www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

# బెట్టింగ్ వివాదం నేపథ్యంలో అంతర్మధనంలో పోలీస్ శాఖ!

అయోమయంలో ఇంటిలిజెన్సీ విభాగం

నిఘా నిద్ర పోతుందా...?

బెట్టింగ్ దందాను పోలీస్ శాఖ పసిగట్టలేకపోయిందా..?

పోలీస్ స్టేడియంలోనే జరుగుతున్న టోర్నీ పైనే ఆరోపణలు




భద్రాద్రి న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ల మధ్య ములుగు జిల్లాలో కొనసాగుతున్న పొలిటికల్ వార్ రాజకీయాలను వేడెక్కిస్తుంది. ఏకంగా ఇక్కడ మంత్రి ఇసుక మాఫియా కు అండగా ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని నిన్న మొన్నటి వరకు ఆరోపణలు చేసిన బి ఆర్ ఎస్ తాజాగా మంత్రి కుమారుడి పై సైతం చేసిన తీవ్రమైన ఆరోపణ ఇప్పుడు ములుగు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ రె రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి మంత్రి కుమారుడు బెట్టింగ్ దందాకు పాల్పడుతూ ములుగు యువతను సర్వనాశనం చేస్తున్నారని విమర్శిస్తూ చేసిన తీవ్రమైన ఆరోపణలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. క్రికెట్ టోర్నమెంట్ ల పేరుతో ఆయన చేస్తున్న నిర్వాకం వల్ల యువత బెట్టింగుల వైపు మల్లుతున్నారంటూ ఆరోపించారు. బెట్టింగ్ వ్యవహారంలో ఎంతటి వారినైనా క్షమించేది లేదంటూ చెప్పుతూ వస్తున్న ముఖ్యమంత్రి మరి మంత్రి కుమారుడి బెట్టింగ్ దందాపై స్పందిస్తారా లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలోనే మంత్రి కుమారుడు క్రికెట్ టోర్నమెంట్ను ఏకంగా పోలీస్ స్టేడియంలోనే ఏర్పాటు చేసి పోలీసు అధికారులతో ఆ టోర్నిని ప్రారంభింప చేసి అదే టోర్నీ పేరుతో బెట్టింగ్ దందా సాగిస్తున్నారనే విమర్శ ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. పోలీస్ స్టేడియంలో క్రికెట్ టోర్నీ నిర్వహించడం ఆ టోర్నీని పోలీస్ అధికారులు ప్రారంభోత్సవం చేయడం ఇక్కడ తప్పేమీ కాదు. అదే సమయంలో ఆ టోర్నీ మాటన బెట్టింగ్ దందా సాగుతుంది అంటూ వచ్చిన ఆరోపణలకు సంబంధించి పోలీసులకు ఎలాంటి సంబంధం లేదు. అయితే ప్రస్తుతం పోలీస్ స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నీ పై వచ్చిన బెట్టింగ్ ఆరోపణల పట్ల పోలీస్ శాఖ ఏ రకంగా స్పందిస్తుంది అనే కోణంలోనే ప్రజల ఆలోచిస్తున్నారు.. పోలీస్ స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ మాటను బెట్టింగ్ ప్రక్రియ జరుగుతుందని ఆ ఆ టోర్నమెంట్ ప్రస్తుతం 1 ఎక్స్ బెట్ యాప్ లో లైవ్ వస్తుందని అందులో మోసపోయిన యువకులు కొందరు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారని రెడ్కో చైర్మన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే పోలీస్ స్టేడియంలో సాగుతున్న టోర్నీ పేరుతో బెట్టింగ్ దందా సాగుతుందని పొలిటికల్ లీడర్ దృష్టికి వెళ్ళిన వ్యవహారం పోలీస్ శాఖ నిఘా విభాగానికి ఎందుకు చేరలేదు అనే ప్రశ్న ఇక్కడ వ్యక్తం కావడంలో తప్పేమీ లేదు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిస్థాయిలో నిర్మించే దిశగా డిజిపి స్థాయి అధికారులే కంకణం కట్టుకున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో ఏకంగా పోలీస్ స్టేడియంలోనే సాగుతున్న టోర్నీకి బెట్టింగ్ ఆరోపణ రావడంపై సంచలనంగా మారింది. క్రికెట్ పేరుతో క్రికెట్ సీజన్లో బెట్టింగ్ సాగడం సర్వసాధారణంగా మారిన క్రమంలో ఇలాంటి పెద్ద టోర్నీ జరుగుతున్న సందర్భంలో అధికారులు ఎందుకు ఆరా తీయలేకపోయారు అన్నది ప్రశ్న. ఒక పొలిటికల్ లీడర్ కు బెట్టింగ్ దందాపై సమాచారం ఉన్నప్పుడు ఇంత పెద్ద ఇంటిలిజెన్సీ ఉన్న పోలీస్ శాఖకు పోలీస్ గ్రౌండ్ కేంద్రంగానే సాగుతున్న టోర్నమెంటులో బెట్టింగ్ సాగుతుందని తెలియకపోవడం నిజంగా ఆశ్చర్యకరంగానే అనిపిస్తుంది. చేసిన ఆరోపణలు రాజకీయపరంగా అయినప్పటికీ వచ్చిన ఆరోపణ మాత్రం యువత భవిష్యత్తును నాశనం చేసేది కాబట్టి ఖచ్చితంగా పోలీస్ శాఖ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసలు ఇప్పుడు స్పందించడం కాదు ముందే గమనించాల్సింది. బి ఆర్ ఎస్ చేసిన ఆరోపణను రాజకీయంగా పొలిటికల్ లీడర్స్ కొట్టిపారేసేందుకు అవకాశం ఉంది. కానీ బెట్టింగ్ దుమారాన్ని ఎదుర్కొంటున్న క్రికెట్ టోర్నీ వ్యవహారం ఏకంగా పోలీస్ గ్రౌండ్ లో నే జరుగుతుంది. దీంతో అనివార్యంగా పోలీస్ శాఖ ఖ చ్చితంగా విచారణ చేయాల్సిన అవసరం ఏర్పడింది. అలా కాకుండా పోలీసులు మోనంగానే ఉంటే ఆరోపణలు ఆ శాఖపై కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి.. సాక్షాత్తు తమ శాఖకు సంబంధించిన గ్రౌండ్ లో సాగుతున్న క్రికెట్ టోర్నీ పై బెట్టింగ్ దుమారం రేగుతున్న నేపథ్యంలో మంత్రి కుమారు నిర్వహిస్తున్న ఆ టోర్నీని నిలుపుదల చేసే సాహసం పోలీస్ శాఖ చేయగలుగుతుందా అనే ప్రశ్న కూడా ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి. ఒక సున్నితమైన వివాదంలో తమ ప్రమేయం లేకపోయినా సమాధానం చెప్పాల్సిన విచారణ చేపట్టాల్సిన పరిస్థితి పోలీస్ శాఖ వచ్చింది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది పక్కన పెడితే ఇంటిలిజెన్సీ నివేదిక ఖ చ్చితంగా అవసరం పడుతుంది. ఎందుకంటే అటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటు డిజిపి సైతం బెట్టింగ్ పై సీరియస్ గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదానికి సంబంధించిన మూలాలను ములుగు పోలీసులు వెలుగులోకి తేవాల్సిందేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు కొత్తగా వచ్చిన నూతన డీజీపీ సైతం బెట్టింగ్ వ్యవహారాలపై సీరియస్ గానే ఉన్నారు. క్రికెట్ ఇతరత్రా బెట్టింగ్ కార్యకలాపాలను కూకటివేళ్లతో పెకిలించాలనే లక్ష్యంతో డిజిపి ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం బెట్టింగ్ వ్యవహారాల్లో ఎవరిని క్షమించ వద్దు అంటూ ఇప్పటికే పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చేశారు. అందుకు అనుగుణంగానే డీజీపీ సైతం ఆదిశగా అడుగులు వేస్తున్నారు బెట్టింగ్ నిర్మూలన కోసం చైతన్య కార్యక్రమాలతో పాటు సీరియస్ గా వ్యవహరించాలనే దృక్పథంతో ఉన్న డిజిపి అందుకు అనుగుణంగానే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలో తాజాగా సంచలనరేపిన ఒక రాజకీయ విమర్శ పోలీస్ శాఖను సైతం ఇరుకునపెట్టేసింది. ఈ వివాదంలో పోలీస్ శాఖకు ప్రత్యక్షంగా సంబంధం లేనప్పటికీ అనివార్యంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ దీనిపై స్పందించే పరిస్థితి వచ్చింది.**

## దోచుకోవడంలో "ఇద్దరూ ఇద్దరే "

మంత్రేమో ఇసుక మాఫియా కు అండ

కొడుకుదేమో "బెట్టింగ్ దందా"

పోటా పోటీగా రాబడి "కుతంత్రాలు "

క్రికెట్ టో ర్నీ మాటన బెట్టింగ్ మాఫియా

రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి




భద్రాద్రి న్యూస్ ములుగు

అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి సీతక్క ఇసుక మాఫియా కు సహకరిస్తూ సహజ వనరుల దోపిడీకి చేయూతనిస్తుంటే ఆమె కుమారుడు యువతను నాశనం చేసే పనిలో పడ్డాడని రెడ్కో మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి ఆరోపిస్తున్నారు. క్రికెట్ ఇతరత్రా బెట్టింగ్లపై ఉక్కు పాదం మోపాలంటూ ఓవైపు ముఖ్యమంత్రి ప్రకటనలు చేస్తుంటే అదే సమయంలో ప్రభుత్వంలో మంత్రిగా ఉంటున్న సీతక్క కుమారుడు క్రికెట్ టోర్నమెంట్ పేరుతో బెట్టింగ్ దందాకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. ములుగు జిల్లా కేంద్రంగా ఉన్న పోలీస్ స్టేడియం లో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్లో బెట్టింగ్ కార్యకలాపాలు సాగుతున్నాయని విమర్శించారు. ఎవరైతే బెట్టింగ్ భూతాన్ని నియంత్రించాలి అని కంకణం కట్టుకున్నారు ఆ శాఖ అధికారులతోనే పోటీలను ప్రారంభించేలా చేసి ఆశకు సంబంధించిన స్టేడియం లోనే టోర్నీ నిర్వహిస్తూ ఆ పోటీల మాటన బెట్టింగ్లకు పాల్పడుతున్న వ్యవహారంపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు సాక్షాత్తు మంత్రి కుమారుడే ఇలాంటి కార్యకలాపాలకు శ్రీకారం చుడితే చూస్తూ ఊరుకోవడం కరెక్ట్ కాదన్నారు. ఏమాత్రం ప్రాధాన్యత లేని ఈ టోర్నీని ఏకంగా లై వ్ ద్వారా చూపిస్తూ ఈ క్రమంలోనే బెట్టింగ్ దందాకు పాల్పడుతున్నారు అని ఎద్దేవా చేశారు. తక్షణమే దీనిపై మంత్రి సమాధానం చెప్పాలని పోలీస్ స్టేడియం లో సాగుతున్న ఈ అడ్డదారి టోర్నీని తక్షణం నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు

